ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం

ప్రాంతీయ వార్తా విభాగం

జాతీయ వార్తలు

తేది: 27.07.2026 సమయం:07.05 గంటలు

ముఖ్యాంశాలు

1. పరీక్షా సంస్కరణలపై ఉన్నత స్థాయి టాస్క్ ఫోర్స్ ఏర్పాటు చేయనున్నట్లు ప్రభుత్వం ప్రకటించింది.

2. పబ్లిక్ పరీక్షలలో అవకతవకలు నివారించే సవరణ బిల్లును ఈ రోజు పార్లమెంట్ లో ప్రవేశపెడతారు.

3. గ్రామాల అభివృద్ధి వికసిత్ భారత్ కి పునాది అని, యువత గ్రామీణాభివృద్ధిలో కీలక పాత్ర పోషిస్తారని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ అన్నారు.

4. గ్లాస్గోలో జరుగుతున్న కామన్వెల్త్ క్రీడలలో మన దేశానికి చెందిన మీరాబాయి చాను వెయిట్ లిఫ్టింగ్ లో భారత్ కి తొలి బంగారు పతకం గెలిచి పెట్టారు. క్రికెట్ లో జింబాబ్వే పై చివరి టీ20 మ్యాచ్ లో విజయం సాధించిన భారత జట్టు సిరీస్ ను 3-0 తేడాతో గెలుచుకుంది.

---------------------------

**PM-EXAM TASK FORCE**

ప్రముఖ సాంకేతిక నిపుణుడు నందన్ నీలేకని నేతృత్వంలో పరీక్షల సంస్కరణలపై ఒక అత్యున్నత స్థాయి టాస్క్‌ఫోర్స్‌ను ఏర్పాటు చేస్తున్నట్లు ప్రధాని నరేంద్ర మోదీ ప్రకటించారు. ఒక వీడియో సందేశంలో ఆయన మాట్లాడుతూ, ఈ టాస్క్‌ఫోర్స్ పరీక్షల సంస్కరణలపై దృష్టి సారిస్తుందని, దాని నివేదిక ఆధారంగా రాబోయే పరీక్షల విశ్వసనీయతను నిర్ధారించడానికి వీలైనంత త్వరగా చర్యలు తీసుకుంటామని తెలిపారు. దేశంలోని పరీక్షల వ్యవస్థ

నమ్మదగినదిగా, పారదర్శకంగా ఉండాలని  సాంకేతికతను గరిష్ఠంగా ఉపయోగించుకోవాలని ఆయన అన్నారు. ఈ టాస్క్‌ఫోర్స్‌లో ఐబీ మాజీ డైరెక్టర్ తపన్ డేకా, ఇస్రో మాజీ ఛైర్మన్ ఎస్ సోమనాథ్, ఐఐటీ చెన్నై డైరెక్టర్ వి కామకోటి కూడా సభ్యులుగా ఉంటారు. వీరితో పాటు మాజీ విద్యాశాఖ కార్యదర్శి అనితా కర్వాల్, లాజిస్టిక్స్ నిపుణుడు అమృత్ లాల్ మీనా కూడా ఈ టాస్క్‌ఫోర్స్‌లో భాగమయ్యారు. పరీక్షలకు సంబంధించి కఠినమైన చట్టపరమైన నిబంధనలతో ఈరోజు పార్లమెంట్‌లో కొత్త చట్టాన్ని తీసుకొచ్చే దిశగా ప్రభుత్వం ముందుకు సాగుతోందని ప్రధాని తెలిపారు. పోటీ పరీక్షల విశ్వసనీయతను కాపాడటానికి  మిలియన్ల మంది విద్యార్థుల భవిష్యత్తును పరిరక్షించడానికి ప్రభుత్వం కట్టుబడి ఉందన్న విషయాన్ని మోదీ చెప్పారు.

**S/B – PM MODI**

కొత్త తరం భవిష్యత్తును కాపాడేందుకు ప్రధాని నరేంద్ర మోదీ నాయకత్వంలోని ప్రభుత్వం నిరంతర సంస్కరణల సూత్రాన్ని పాటిస్తుందని కేంద్ర హోంమంత్రి అమిత్ షా అన్నారు. నందన్ నీలేకని నాయకత్వంలో కొత్తగా ఏర్పాటు చేసిన అత్యున్నత స్థాయి టాస్క్‌ఫోర్స్ గురించి ప్రస్తావిస్తూ, దేశ పరీక్షల వ్యవస్థ పవిత్రతను ఎవరూ భంగపరచకుండా ఈ టాస్క్‌ఫోర్స్ చూస్తుందని  షా తెలిపారు. పేపర్ లీకేజీకి పాల్పడిన నిందితులకు ఆదర్శప్రాయమైన శిక్ష పడేలా ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని, మరెవరూ ఈ నేరానికి పాల్పడే ధైర్యం చేయకుండా చూస్తుందని ఆయన అన్నారు.

**NSD**

**----------------------------**

**PARLIAMENT-BILL**

ప్రభుత్వం ఈరోజు లోక్‌సభలో 'పబ్లిక్ ఎగ్జామినేషన్స్ (ప్రివెన్షన్ ఆఫ్ అన్‌ఫెయిర్ మీన్స్) అమెండ్‌మెంట్ బిల్లు, 2026' ను ప్రవేశపెట్టనుంది. ఈ బిల్లు 'పబ్లిక్ ఎగ్జామినేషన్స్ (ప్రివెన్షన్ ఆఫ్ అన్‌ఫెయిర్ మీన్స్) యాక్ట్, 2024' ను సవరించడానికి ఉద్దేశించబడింది. దీనిని కేంద్ర మంత్రి డాక్టర్ జితేంద్ర సింగ్ ప్రవేశపెడతారు. శుక్రవారం రోజున, పేపర్ లీకేజీలు  పరీక్షల అక్రమాల కేసులలో ఫాస్ట్ ట్రాక్ కోర్టులను ఏర్పాటు చేయడానికి, అలాగే మరింత కఠినమైన

శిక్షలను నిర్ధారించడానికి ఉద్దేశించిన ముసాయిదా బిల్లుకు కేంద్ర మంత్రివర్గం ఆమోదం తెలిపింది.

**NSD**

----------------------------

**PURI-RATH YATRAL**

ఒడిశాలోని పూరీలో ఉన్న రథాలపై శ్రీ జగన్నాథ స్వామి, బలభద్ర స్వామి  దేవి సుభద్రల పవిత్ర 'అధరపణ' ఉత్సవం నిన్న జరిగింది. ఈ ఘట్టాన్ని తిలకించేందుకు వేలాది మంది భక్తులు తరలివచ్చారు. రథయాత్ర తర్వాత జరిగే ఈ ప్రత్యేకమైన కార్యక్రమంలో భాగంగా, మట్టి కుండలలో ప్రత్యేకంగా తయారీ చేసిన తియ్యని పానీయాన్ని త్రిమూర్తులకు నైవేద్యంగా సమర్పిస్తారు. ఉత్సవ ముగింపులో, వార్షిక రథయాత్రలో దైవిక సోదరీసోదరులతో పాటు ఉన్నారని నమ్మే అసంఖ్యాక అదృశ్య రక్షక దేవతలకు అర్చనగా ఈ మట్టి కుండలను సాంప్రదాయబద్ధంగా పగులగొడతారు. దేవతలు శ్రీ జగన్నాథ ఆలయ గర్భగుడికి తిరిగి వెళ్లేముందు ఇచ్చే ఘన వీడ్కోలుకు ఈ ఆచారం ప్రతీకగా నిలుస్తుంది. 12వ శతాబ్దపు పవిత్ర ఆలయంలోని 'రత్న సింహాసనం'పైకి దేవతలు తిరిగి వేంచేసే పవిత్ర 'నిలాద్రి బిజె' ఉత్సవం రేపు జరగనుంది. దీనితో భక్తిపరవశం, ఆధ్యాత్మిక కోలాహలం మధ్య ఈ ఏడాది రథయాత్ర మహోత్సవాలు ముగుస్తాయి.

**NSD**

----------------------------

**FUR REV PM-VB VILLAGE**

వికసిత్ భారత్ నిర్మాణంలో దేశ యువతది అత్యంత కీలకమైన పాత్ర అని ప్రధాని నరేంద్ర మోదీ అన్నారు. అభివృద్ధి చెందిన భారతదేశం వెనుక ఉన్న చోదక శక్తి మాత్రమే కాకుండా, దానికి అతిపెద్ద లబ్ధిదారులు కూడా యువతేనని ఆయన చెప్పారు. వికసిత్ వైబ్రంట్ విలేజ్ ప్రోగ్రామ్ భాగస్వాములను ఉద్దేశించి వీడియో కాన్ఫరెన్సింగ్ ద్వారా ప్రసంగించిన మోదీ, జాతీయ సవాళ్లను ఎదుర్కోవడం  పరిష్కారాలను అన్వేషించడం వైపు యువత శక్తిని మళ్లించినప్పుడు, దేశ భవిష్యత్తు మరింత ఉజ్వలంగా మారుతుందని అన్నారు. యువత

మైదాన స్థాయి వాస్తవాలతో అనుసంధానమైనప్పుడు, అది సమగ్ర అభివృద్ధి దిశగా భారతదేశ ప్రయాణాన్ని మరింత బలోపేతం చేస్తుందని ఆయన అన్నారు.

**S/B – PM MODI**

వికసిత్ వైబ్రంట్ విలేజ్ ప్రోగ్రామ్ గురించి ప్రధాని మాట్లాడుతూ, దేశ సరిహద్దు గ్రామాలను సందర్శించేలా, అర్థం చేసుకునేలా   వాటితో మమేకమయ్యేలా యువతను ప్రోత్సహించడానికి ఈ కార్యక్రమాన్ని రూపొందించినట్లు చెప్పారు. ఈ కార్యక్రమానికి అద్భుతమైన స్పందన వచ్చిందని, దాదాపు మూడు లక్షల మంది యువకులు పోటీలో పాల్గొనగా, వారిలో 400 మందికి పైగా ఎంపికయ్యారని ఆయన పేర్కొన్నారు. అభివృద్ధి చెందిన గ్రామలే వికసిత్ భారత్‌కు పునాది అని, ఈ సంకల్పాన్ని సాధించడంలో యువత కీలక పాత్ర పోషించాలని ప్రధానమంత్రి  అన్నారు. సవాళ్లను ఎదుర్కొంటున్నప్పటికీ, సరిహద్దు గ్రామాల ప్రజలు ఎల్లప్పుడూ చెక్కుచెదరని దేశభక్తి భావనను కలిగి ఉన్నారని ఆయన కొనియాడారు. సరిహద్దు గ్రామాలను "తొలి గ్రామాలు"గా భావించే గ్రామీణ విధానం వల్ల ఆయా ప్రాంతాల్లో వేగవంతమైన మార్పులు వస్తున్నాయని, స్వాతంత్ర్యం వచ్చిన తర్వాత తొలిసారిగా అనేక గ్రామాలకు రహదారులు, విద్యుత్, కొళాయి నీటి సౌకర్యం లభిస్తున్నాయని మోదీ తెలిపారు.

**NSD**

**---------------------------**

**US – IRAN**

అమెరికా, ఇరాన్‌లు వరుసగా రెండో రోజు కూడా దాడులను నిలిపివేశాయి. దాదాపు రెండు వారాల పాటు ఉధృతమైన సైనిక చర్యల తర్వాత, తాత్కాలిక కాల్పుల విరమణపై తిరిగి చర్చలు జరుగుతాయనే ఆశలు చిగురించాయి. యునైటెడ్ నేషన్స్ లో అమెరికా రాయబారి మైక్ వాల్ట్జ్ మాట్లాడుతూ, అధ్యక్షుడు ట్రంప్ దౌత్యానికి అవకాశం ఇస్తున్నారని, ఇటీవలి వారాల్లో ఒమాన్, ఇరాన్  ఇతర చర్చల ప్రతినిధులు అన్ని స్థాయిలలో చర్చల్లో పాల్గొంటున్నారని తెలిపారు. అలాగే, ఇరాన్ దాడుల నుండి రక్షణ కోసం ఉపయోగించే అడ్డుకునే క్షిపణులు అమెరికా వద్ద తగ్గిపోతున్నాయన్న వార్తలను వాల్ట్జ్ కొట్టిపారేశారు.

**NSD**

**---------------------------**

**COMMONWEALTH GAMES**

గ్లాస్గోలో జరుగుతున్న 2026 కామన్వెల్త్ క్రీడల్లో భారత వెయిట్‌లిఫ్టింగ్ దిగ్గజం మీరాబాయి చాను దేశానికి తొలి స్వర్ణ పతకాన్ని అందించారు. మహిళల 48 కేజీల వెయిట్‌లిఫ్టింగ్ విభాగంలో మొత్తం 190 కేజీల బరువు ఎత్తి రికార్డు స్థాయితో ఆమె అగ్రస్థానంలో నిలిచారు. 31 ఏళ్ల ఈ వెయిట్‌లిఫ్టర్ స్నాచ్ విభాగంలో 85 కేజీలు, క్లీన్ అండ్ జెర్క్ విభాగంలో 105 కేజీలు ఎత్తి కొత్త కామన్వెల్త్ గేమ్స్ రికార్డులను నెలకొల్పారు. ఈ విజయంతో 2018, 2022 లలో సాధించిన స్వర్ణాల తర్వాత వరుసగా మూడోసారి కామన్వెల్త్ క్రీడల్లో ఆమె పసిడి పతకం గెలుచుకున్నారు. మీరాబాయి చాను సాధించిన ఘనతపై ఉపరాష్ట్రపతి సీపీ రాధాకృష్ణన్, ప్రధాని నరేంద్ర మోదీ అభినందనలు తెలిపారు. ఉపరాష్ట్రపతి ఆమె అంకితభావం, పట్టుదల నిలకడైన ప్రతిభను ప్రశంసించగా, ప్రధాని ఈ విజయాన్ని భారతీయ వెయిట్‌లిఫ్టింగ్‌లో మరో అద్భుతమైన అధ్యాయంగా అభివర్ణించారు. వెయిట్‌లిఫ్టింగ్‌లో భారత్ మరో రెండు వెండి పతకాలను తన ఖాతాలో వేసుకుంది. పురుషుల 60 కేజీల విభాగంలో చనంబమ్ రిషికాంత్ సింగ్ మొత్తం 264 కేజీల బరువు ఎత్తి రెండో స్థానంలో నిలిచి రజత పతకాన్ని దక్కించుకున్నారు. ఆయన స్నాచ్ విభాగంలో 121 కేజీలు ఎత్తి కామన్వెల్త్ గేమ్స్ రికార్డును సమం చేయగా, క్లీన్ అండ్ జెర్క్ విభాగంలో 143 కేజీలు ఎత్తారు. అలాగే పురుషుల 65 కేజీల విభాగంలో రాజా ముత్తుపాండి మొత్తం 286 కేజీలు ఎత్తి రజత పతకాన్ని సాధించారు. బాక్సింగ్‌లో కూడా భారత్ పురోగతి సాధించింది.

**NSD**

---------------------------

**CRICKET - T20I**

క్రికెట్‌లో, హరారేలో నిన్న జరిగిన మూడో  చివరి టి20 అంతర్జాతీయ మ్యాచ్‌లో ఆతిథ్య జింబాబ్వేపై భారత్ 35 పరుగుల తేడాతో విజయం సాధించి, సిరీస్‌ను 3-0తో క్లీన్ స్వీప్ చేసింది. భారత్ నిర్దేశించిన 193 పరుగుల లక్ష్యాన్ని ఛేదించే క్రమంలో జింబాబ్వే నిర్ణీత 20 ఓవర్లలో 7 వికెట్ల నష్టానికి 157 పరుగులు మాత్రమే చేయగలిగింది. అంతకుముందు, టాస్ గెలిచి బ్యాటింగ్ ఎంచుకున్న భారత్ నిర్ణీత 20 ఓవర్లలో 5 వికెట్ల నష్టానికి 192 పరుగులు

చేసింది. వైభవ్ సూర్యవంశీ కేవలం 49 బంతుల్లో 81 పరుగులు చేసి అత్యుత్తమ ప్రదర్శన సాధించాడు. హరారేలో జింబాబ్వేతో జరిగిన మూడు మ్యాచ్‌ల సిరీస్‌ను క్లీన్ స్వీప్ చేసిన అనంతరం ఐసీసీ పురుషుల టి20ఐ ర్యాంకింగ్స్‌లో భారత్ మళ్లీ నంబర్ 1 స్థానాన్ని కైవసం చేసుకుంది.

**NSD**

**---------------------------**

**PM-EXAM TASK FORCE:** Prime Minister Narendra Modi has announced the constitution of a high-powered task force on examination reforms which will be led by renowned technology expert Nandan Nilekani. In a video message, he said that the task force will focus on examination reforms, and based on its report, steps will be taken as soon as possible to ensure the credibility of upcoming examinations. He said that the country's examination system must be trustworthy, transparent, and leverage technology to the maximum extent. The task force will also consist of Former IB Director Tapan Deka, Former ISRO Chairman S Somnath, IIT Chennai Director V Kamakoti. Besides, Former Education Secretary Anita Karwal, and Logistics Expert Amrit Lal Meena are also part of the task force. The Prime Minister added that the government is also moving forward toward introducing a new law in Parliament today with stringent legal provisions regarding examinations. Mr Modi also emphasised the government’s commitment to safeguarding the integrity of competitive exams and protecting the future of millions of students.

**BYTE- NARENDRA MODI**

**SHAH-PM:** Union Home Minister Amit Shah said that under the leadership of Prime Minister Narendra Modi, the government follows the principle of constant reform to safeguard the future of our new generation. Underlining the newly constituted High-powered task force under the leadership of Nandan Nilekani, Mr Shah said, the task force will ensure that no one can ever breach the sanctity of the country's examination system. He also said that the government will impose exemplary punishment on the culprits of the paper leak and ensure that no one ever dares to commit this crime.

**PARLIAMENT-BILL:** The government will introduce the the Public Examinations (Prevention of Unfair Means) Amendment Bill, 2026 in the Lok Sabha today. The Bill seeks to amend the Public Examinations (Prevention of Unfair Means) Act, 2024. It will be introduced by Union Minister Dr Jitendra Singh. On Friday, Union Cabinet had approved a draft Bill to set up fast-track courts and to ensure stricter punishment in cases of paper leaks and exam malpractices.

**FUR REV PM-VB VILLAGE:** Prime Minister Narendra Modi said, the youth of the country have a crucial role in building a Viksit Bharat. He said they are not only the driving force behind a developed India but also its greatest beneficiaries. Addressing participants of the Viksit Vibrant Village Programme through video conferencing, Mr Modi said, when the energy of youth is channelled towards addressing national challenges and finding solutions, the future of the country becomes brighter. He added that when young people connect with grassroots realities, they strengthen India's journey towards inclusive development.

**[S/B - NARENDRA MODI]**

Speaking about the Viksit Vibrant Village Programme, the Prime Minister said the initiative was designed to inspire young people to visit, understand and engage with the country's border villages. He noted that the programme received an overwhelming response, with nearly three lakh youth participating in the competition, out of whom more than 400 were selected.

The Prime Minister said developed villages are the foundation of a Viksit Bharat and that young people have a vital role in achieving this vision. He highlighted that despite facing challenges, residents of border villages have always maintained an unwavering spirit of patriotism. Mr Modi said that under the Government's approach of treating border villages as the "first villages", these areas are witnessing rapid transformation, with many receiving roads, electricity and tap water for the first time since Independence.

**[S/B - NARENDRA MODI]**

**PURI-RATH YATRAL:** he sacred Adharapana ritual of Lord Jagannath, Lord Balabhadra and Devi Subhadra is being solemnly observed on their respective chariots at Puri in Odisha this evening, drawing thousands of devotees. During this unique post-Rath Yatra ceremony, the Holy Trinity is offered a specially prepared sweet beverage in large earthen pitchers. At the culmination of the ritual, the pitchers are ceremonially broken as an offering to the innumerable invisible guardian deities believed to have accompanied the divine siblings during their annual journey. The ritual symbolises their ceremonial farewell before the deities return to the sanctum of the Shree Jagannath Temple. The sacred Niladri Bije ritual, marking the return of the deities to the Ratna Singhasan inside the 12th-century shrine, will be observed tomorrow, bringing the annual Rath Yatra festivities to a spiritual conclusion amid devotion and religious fervour.

**US - IRAN :** US and Iran have paused attacks for a second straight day, raising hopes of renewed negotiations on an interim ceasefire after nearly two weeks of escalating military action. US Ambassador to the UN Mike Waltz said President Trump is giving diplomacy space, noting that Oman, Iran, and other negotiators have been engaged in talks at all levels in recent weeks. Waltz also dismissed suggestions that the US is running low on interceptor missiles used to defend against Iranian attacks. An Iranian army spokesperson said that Tehran halted retaliatory attacks in the region in response. The spokesperson confirmed that there have been no strikes over the past two nights since the US halted its operations. The latest escalation began after Iran targeted ships transiting the Strait of Hormuz, triggering daily exchanges of fire that effectively collapsed the June ceasefire. In recent days, Iranian attacks on bases hosting US forces killed three American service members in Jordan and one in Iraq. Meanwhile, Iran and Oman have held technical talks in Tehran on the management of the Strait of Hormuz. Separately, Israeli Prime Minister Benjamin Netanyahu is due in Washington tomorrow for talks with President Trump on the regional situation.

**COMMONWEALTH GAMES:** India's weightlifting queen Mirabai Chanu has won first Gold medal for the country at the 2026 Commonwealth Games in Glasgow. She dominated the women's 48kg weightlifting event with a record-breaking total lift of 190 kilograms. The 31-year-old weightlifter set new Commonwealth Games records by lifting 85 kilograms in the snatch and 105 kilograms in the clean and jerk. The triumph also earned her a third consecutive Commonwealth Games Gold medal, following her victories in 2018 and 2022. Vice President CP Radhakrishnan and Prime Minister Narendra Modi have congratulated Mirabai Chanu on her achievement. The Vice President praised her dedication, resilience and consistent excellence, while the Prime Minister described the victory as another glorious chapter in Indian weightlifting, calling her an inspiration and wishing her continued success. India added two more silver medals in weightlifting. Chanambam Rishikanta Singh finished second and bagged Silver medal in the men's 60kg event with a total lift of 264 kilograms. He equalled the Commonwealth Games record in the snatch with 121 kilograms before lifting 143 kilograms in the clean and jerk. Raja Muthupandi claimed silver in the men's 65kg category with a combined lift of 286 kilograms, comprising 126 kilograms in the snatch and 160 kilograms in the clean and jerk. Malaysia's Muhamad Aznil Bin Bidin took the gold with a Games record total of 299 kilograms. India also made progress in boxing. Jadumani Singh advanced to the men's 55kg quarter-finals after defeating Pakistan's Sumama Rehman, while Preeti Pawar moved into the women's 54kg quarter-finals with a victory over Malawi's Deborah Mtenje. India's medal tally now stands at four with one gold, two silver and one bronze. Para-powerlifter Jhandu Kumar had opened the country's account with a bronze medal in the men's heavyweight event on the opening day of competition.

**CRICKET - T20I**

In Men's Cricket, India defeated Hosts Zimbabwe by 35 runs in the third and final T20 international to clean sweep the series three-nil in Harare yesterday. Chasing a target of 193 runs set by India, Zimbabwe managed to score 157 for 7 in their allotted 20 overs. For India, Mayank Yadav clinched three, while Yash Thakur took two wickets.

Earlier, opting to bat, India posted 192 for the loss of five wickets in

their allotted 20 overs. Vaibhav Sooravanshi was the standout performer, smashing 81 runs from just 49 balls, while Ishan Kishan contributed 29 of 26 deliveries. For Zimbabwe, Brad Evans took two wicket.

Meanwhile, India have reclaimed the No. 1 spot in the ICC Men's T20I rankings after clean sweeping the three-match series against Zimbabwe at Harare. The reigning T20 world champions regained the top spot from England, who had dethroned Shreyas Iyer’s side after their 4-0 series win recently.